క్లుప్తంగా

వైభవంగా సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్టించిన సరస్వతి దేవి విగ్రహం

వేటపాలెం: అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా సరస్వతి దేవి విగ్రహాన్ని గురువారం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భవనం భద్రిరెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఐ సూదన రామమోహన్‌రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 50 వేలతో సరస్వతి విగ్రహాన్ని అందజేసినట్లు తెలిపారు. సరస్వతీ దేవి విగ్రహం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అచ్చుల కోటేశ్వరరావు, సామ్రాజ్యం, పాలెం వెంకట సురేష్, ప్రసన్న అనుపమ, హేమంత్, శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మహోన్నతురాలు డొక్కా సీతమ్మ



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చినగంజాం(పర్చూరు): పేదలకు నిత్యం అన్నదానం చేసిన డొక్కా సీతమ్మ మహోన్నతురాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆమంచి స్వాములు అన్నారు. ఆమె పేరు మీద ప్రారంభిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి బుధవారం పర్చూరులో డొక్కా సీతమ్మ పేరుతో అన్నదానం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాయపాటి అరుణ, నాయకులు రజని, పెదపూడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత భవిష్యత్



అవార్డులు అందజేస్తున్న నేతలు, హెచ్‌ఎం

బల్లికురవ: ఏస్థాయికి వెళ్లాలన్నా విద్యతో కీర్తి ప్రతిష్టలు పొందే అవకాశం ఉందని.. ప్రతి ఒక్కరూ చదువుకొని విద్యావంతులు కావాలని కూకట్లపల్లి గ్రామ నేత ఇప్పల అంజిరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు అందించిన ఆర్‌వై నాగేశ్వరీ, టి. అంజలికి ప్రశంస పత్రాలు–షీల్డు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నేత కంచర్ల శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం జాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ



నగదు పారితోషికాన్ని అందజేస్తున్న క్లబ్ అధ్యక్షుడు

అద్దంకి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా మండలంలోని తిమ్మాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నగదు పారితోషికాలు అందజేశారు. మల్లాది శ్రీనివాసరావు సౌజన్యంతో గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.10 వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గురవయ్య, గంగాధరరావు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

చినగంజాం (పర్చూరు): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గురువారం స్థానిక రోటరీ భవన్‌లో నిర్వహించిన క్విజ్ పోటీలో శారద, శాతవాహన, ఆక్స్‌ఫర్డ్, బాలికోన్నత పాఠశాల, వైఆర్ హైస్కూల్, ఇంకొల్లు సాయిరాం స్కూల్, ఇడుపులపాడు ప్రాథమికోన్నత పాఠశాల, నాగులపాలెం గురుకుల పాఠశాల, జాగర్లమూడి, కుంకలమర్రు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు రోటరీ అధ్యక్షుడు బహుమతులు, ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, ట్రెజరర్ పంబి సదానందరెడ్డి, సభ్యులు తేళ్ల రమేష్ చంద్ర, గడ్డిపాటి పాల్గొన్నారు.

త్యాగధనుల కృషి ఫలితమే స్వాతంత్య్రం



చీరాలలో కార్మికురాలిని సత్కరించి నూతన వస్త్రాలు అందజేస్తున్న న్యాయమూర్తులు



వేటపాలెంలో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

చీరాల టౌన్/చీరాల రూరల్/చీరాల అర్బన్/వేటపాలెం/చీరాల: స్వాతంత్య్ర దినోత్సవం అనగానే మనందరికి ఎనలేని సంతోషం, ఉత్సాహం. చిన్నప్పుడు పాఠశాలల్లో జరుపుకున్న స్వాతంత్య్ర దిన వేడుకలు గుర్తుకువస్తాయి. గురువారం చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 78వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య జెండా ఎగురవేశారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ కె.చక్రవర్తి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలానే చీరాల ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

100 అడుగల జాతీయ జెండా ప్రదర్శన..

ఈపూరుపాలెంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాభారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు స్కూల్ యాజమాన్యం సహకారంతో 100 అడుగుల జాతీయ జెండాను గ్రామ వీధుల్లో ప్రదర్శించి దేశభక్తిని చాటారు. నిర్వాహకులు ఎం వాసవిచంద్రిక, ప్రిన్సిపాల్ రామ్మోహనరావు, ఏట ప్రసాద్ విజయకృష్ణ, ఉపాధ్యాయులు



ఈపూరుపాలెంలో 100 అడుగుల జాతీయ జెండా ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పాల్గొన్నారు.

☆ గంజిపాలెంలోని మదర్సా అన్వారుల్ ఉలూమ్‌లో విద్యార్థులు, ముస్లింలు త్రివర్ణ పతాకానికి వందనం చేసి దేశభక్తిని నినదిస్తూ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ రహీం, ముఫ్తీ ముహమ్మద్ అబిద్, ఖని మొహమ్మద్, సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ సయ్యద్ జిలానిలు పాల్గొన్నారు.

☆ వేటపాలెం మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సెయింట్ ఆన్స్ కళాశాలో ప్రిన్సిపాల్ కే జగదీష్, సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించారు.

☆ చీరాల కోర్టు భవన సముదాయంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసరావులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు, ఈశ్వరిరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

☆ సెయింట్ ఆన్స్ స్కూల్స్‌లో విజయవాడ ప్రావిన్స్ ప్రతినిధి సిస్టర్ షర్మిల, ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్, కరస్పాండెంట్ ఎల్లా ట్రెసా, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, డాక్టర్ సజ్జా హేమలత, సిబ్బంది, విద్యార్థులు స్వాతంత్య్ర దిన వేడుకులు ఘనంగా నిర్వహించారు.

చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో …

స్థానిక ఎస్‌ఆర్‌అండ్‌పిఎం చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను హైస్కూలు క్రీడా మైదానంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ కుల, మత తారతమ్యాలు లేకుండ స్వాతంత్య్ర ఫలాలు అనుభవిస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, గొడవర్తి సుధాకర్, గుర్రం బదరీనాథ్, ఇస్తర్ల సుభాషిణి, అమరా వీరాంజనేయులు, దండా నారాయణ, వంగర పూర్ణచంద్రరావు, గోలి మల్లికార్జునుడు, చింతా రమేష్, శ్రీరాం రమేష్, భాస్కరరావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు



చీరాల: మదరసాలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న మదర్సా విద్యార్థులు

అమర వీరుల త్యాగాలు మరువకూడదు..

యద్దనపూడి/మార్టూరు/చినగంజాం/కారంచేడు: స్వాతంత్య్ర సంగ్రామంలో అశువులుబాసిన వీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కారంచేడు ఎంపీడీవో కార్యలయంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పీ లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో నరసింహారావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ వీ వెంకట్రావు, పీహెచ్‌సీలో డాక్టర్ జెస్సీరాణి, స్వర్ణ పీహెచ్‌సీలో డాక్టర్ షాలినీ, దగ్గుబాడు పీహెచ్‌సీలో డాక్టర్ ప్రవంతి, వ్యవసాయ శాఖా కార్యాలయంలో ఏఓ సుధీర్‌బాబు, ఎమ్మార్సీలో ఎంవీ సత్యన్నారాయణ సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

☆ యద్దనపూడి తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణకుమారి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ–2 గోపి, పీహెచ్‌సీ కేంద్రంలో వైద్యాధికారి శ్రీహర్ష జెండా వందనం చేశారు. పూనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10,9,8వ తరగతి విద్యార్థులకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. అలాగే పూనూరు పాఠశాలలోని పూర్వవిద్యార్థి రాటకొండ వరదబాబు, పద్మజ దంపతులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంటు నిర్వహణకు రూ.50 వేలు నగదును హెచ్‌ఎం శ్రీనివాసరావుకు అందజేశారు.

☆ మార్టూరు బొబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. నాగరాజుపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డాక్టర్ నరేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించి సత్కరించారు. స్థానిక రాయల్ స్కూలులో చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలు చూపరులను బాగా ఆకట్టుకుంది.

☆ పర్చూరు కోర్టు, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఐసీడీఎస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు.

☆ చినగంజాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎస్ రమేష్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ అజయ్ బాబు జాతీయ జెండా ఎగురవేశారు. పర్చూరు శారద విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రసాదు, వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, కారుమూరి సీతారామయ్య, ఎంపీ హరిప్రసాద్, అంచా సుబ్బారావు, అహ్మద్‌బాషా, కరస్పాండెంట్ రామకోటేశ్వరరావు, డైరెక్టర్ శారదా దేవి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంకొల్లు మండలంలో స్వాతంత్ర దిన వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ ఎం ప్రమీల వారితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు



పూనూరు పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌కు నగదు అందజేస్తున్న దాత వరదబాబు



పర్చూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆనంద కుమారి



పర్చూరులో నృత్యం చేస్తున్న చిన్నారులు



అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు అందజేస్తున్న సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి



చినగంజాంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి



నాగరాజుపల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న గ్రామస్తులు



కుంకలమర్రులో త్రివర్ణ పతాకాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు



మేదరమెట్ల పోలీసు స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న పోలీసులు



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి



పంగులూరు పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి..

అద్దంకి/అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొని తన జీవితాలను దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్య్ర దిన వేడుకలను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించి జెండా ఎగురవేశారు. దేశనాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ ఎవరు అధైర్యపడొద్దన్నారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, నాయకులు బీవీ కృష్ణారెడ్డి, కాకాని రాధాకృష్ణమూర్తి, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

☆ అద్దంకి పట్టణంలోని కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకట లక్ష్మి జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కోర్టు జడ్జిలు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో కార్యాలయంలో దేవసేకుమారి జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో, సీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు తదితరాల్లో జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

☆ సంతమాగులూరు మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో పోలీస్‌స్టేషన్, వైద్యశాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు, తదితర సంస్థల్లో జాతీయ జెండాలను ఎగుర వేసి స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

☆ బల్లికురవ మండలంలోని వాడవాడల స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రాంబాబు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కే హనుమంతరావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. అనిల్ కుమార్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ కే. సరళకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

☆ కొరిశపాడు మండల కార్యాలయం వద్ద ఎంపీపీ సాదినేని లక్ష్మీప్రసన్న, మేదరమెట్ల పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ మహ్మద్ రఫీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేదరమెట్ల గ్రామంలోని రాధాస్ గీతం హైస్కూల్ విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వెంకటరమణ, ఎంపీడీవో సురేష్‌బాబు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

☆ జే.పంగులూరు మండలంలో మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో పోలీస్‌స్టేషన్, వైద్యశాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు, తదితర సంస్థల్లో జాతీయ జెండాలను ఎగుర వేసి స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

☆ పంగులూరు పంచాయితీ కారాలయంలో సీపీఎం రాష్ట్ర నాయకులు నాగబోయిన రంగారావు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రసంగించారు. అనంతరం గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కారాల్యంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జేఈ ఆంజనేయులు, తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ నాగరాజారావు, స్టేట్ బ్యాంక్‌లో మేనేజర్ శ్రీనివాసరావు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ముందు జాతీయ జెండాలు ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు.



పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న నియోజవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి



అద్దంకి: కోర్టులో జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి

విద్యుదాఘాతంతో బాలికకు గాయాలు



వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలిక

అద్దంకి రూరల్: విద్యుత్ తీగలు కాలికి తగలడంతో విద్యుదాఘాతానికి గురై ఓ బాలికకు గాయాలయ్యాయి. ఈఘటన గురువారం అద్దంకి పట్టణంలో జరిగింది. తల్లిదండ్రుల వివరాల మేరకు.. అద్దంకి రామ్‌నగర్‌లోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్న పేరం నాగరాజు, సుభాషిణిలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. వారిలో చిన్నమ్మాయి పేరం అలకనంద ఇంటికి సమీపంలో కూల్చిన పాత ఇంటి వద్ద ఆడుకుంటోంది. ఈక్రమంలో కిందపడి ఉన్న కరెంటు తీగలు కాలికి తగిలి షాక్ కొట్టింది. దగ్గరలో ఉన్న తండ్రి నాగరాజు చూసి వెంటనే వెళ్లి తీగెలు తొలగించాడు. అప్పటికే అలకనందకు కాలు, చేతివద్ద, గొంతు వద్ద తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగికి దాతలు సాయం అందించారు. మండలంలోని కొమ్మాలపాడు గ్రామానికి చెందిన సిపాయి మౌలాలికి కాలేషా సైదా, చాంద్‌బీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎం సీపీఐయూ రాష్ట్ర నాయకుడు షేక్ మొహిద్దీన్ బాషా చేత రూ. 6 వేల నగదు అందజేశారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు కాలేషా, ఖాదర్‌బాషా, కాలేషావలి, గంగవరం ఖాసీం సైదా, స్థానికులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

కొండమంజులూరు విద్యార్థులకు ప్రశంసలు



ప్రశంస పత్రం అందుకుంటున్న సంధ్యారాణి

జే.పంగులూరు: మండలంలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వెంకటరమణ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం బాపట్లలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ జీవన వైవిధ్య ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై జిల్లాస్థాయిలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో యల్లంకి సంధ్యారాణి, చాతరాజుపల్లి పవన్ గోపీకృష్ణ, పంచుమర్తి హితేంద్రలు ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.